# కేసీఆర్ పాలనలో తండాలకు మహర్దశ



కాకులబోడుతండా వద్ద రోడ్డు పనులను ప్రారంభిస్తున్న జడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డి

- జడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డి
- రూ. 2 కోట్ల 40 లక్షల నిధులతో రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

కురవి, అక్టోబర్ 5 : కేసీఆర్ పాలనలో తండాలకు మహర్దశ వచ్చిందని జడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డి, కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కాకులబోడుతండా నుంచి భీమా తండా, జంగిలిగొండ క్రాస్ రోడ్డు నుంచి కాకులబోడు తండా వరకు రూ. 2 కోట్ల 40 లక్షలతో ఎమ్మెల్యే రెడ్యానాయక్, మంత్రి సత్యవతి రాథోడ్‌ల సహకారంతో మంజూరైన బీటీ రోడ్డు పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో ప్రతి తండాకు రవాణా సౌకర్యం మెరుగుపడిందన్నారు. గత ప్రభుత్వాలు గిరిజనులను ఓటు బ్యాంకుగానే వాడుకున్నాయన్నారు. కేసీఆర్ గిరిజనులను అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తండాలను గ్రామ పంచాయతీ చేసిన ఘనత కేసీఆర్ గారికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ గుగులోత్ రవి, నేరడ సర్పంచ్ గుండోజు శ్రీనివాస్, కాకులబోడు తండా పార్టీ అధ్యక్షుడు బానోత్ బద్రూ, నేరడ గ్రామ అధ్యక్షుడు మల్లెపాక మధు, గుగులోత్ కిషన్, ఉప సర్పంచ్ వీరేందర్, వీరన్న, శంకర్, బాబురావు, భిక్షపతి, సేవ, శ్రీధర్, రమేశ్, లింగన్న, సిరి, లక్కు, బిచ్చు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

బీఆర్‌ఎస్‌తోనే గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి సాధిస్తున్నాయని పార్టీ జిల్లా నాయకుడు బజ్జూరి పిచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు తోట లాలయ్య అన్నారు. మండలంలోని నల్లెల్ల శివారు సూర్యాతండాలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ సహకారంతో రూ.20లక్షల నిధులతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ ఎర్రంరెడ్డి సుధాకర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామం కేసీఆర్ ముఖ్యమంత్రిగా వచ్చిన తర్వాతనే అభివృద్ధి చెందాయన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు ప్రజలంతా మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఎస్ మండల కోఆర్డినేటర్ ముండ్ల రమేశ్, గ్రామ కోఆర్డినేటర్ మంచిప్రోలు చంద్రారెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు నిమ్మలగంటి కృష్ణమూర్తి, ఉప సర్పంచ్ అంబటి శ్రీను, వార్డు సభ్యులు బిచ్చురాం, మంగీలాల్, రెంటాల కృష్ణ, అజ్మీరా మంగీలాల్, కిరణ్ పాల్గొన్నారు.



డోర్నకల్‌లో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న చైర్మన్ వీరన్న

## బతుకమ్మ చీరలు పంపిణీ

డోర్నకల్, అక్టోబర్ 5 : డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు 13వ డీలర్ షాపులో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న ఆడపడుచులకు బతుకమ్మ చీరలను గురువారం పంపిణీ చేశారు. కౌన్సిలర్ సురేందర్ కుమార్, డీలర్ అనిల్, వార్డు ఆఫీసర్ సురేశ్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

### నర్సింహులపేటలో...

నర్సింహులపేట : తెలంగాణ ఆడబిడ్డలందరికీ ప్రభుత్వం బతుకమ్మ చీరలు అందిస్తున్నదని వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్ అన్నారు. గురువారం మండలంలోని అన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు అజ్మీరా లక్ష్మి, హోలీ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### దంతాలపల్లిలో..

దంతాలపల్లి : రాష్ట్రంలోని ఆడబిడ్డలకు సీఎం కేసీఆర్ ఆత్మీయ కానుకగా బతుకమ్మ చీరలు అందిస్తున్నారని జడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ వొలాద్రి ఉమ అన్నారు. మండలంలోని పెద్దముప్పారం, రామానుజపురం గ్రామాల్లో మహిళలకు బతుకమ్మ చీరలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్బీఎస్ మండల కోఆర్డినేటర్ వొలాద్రి మల్లారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సుమంత్‌ను అభినందించిన బీఆర్‌ఎస్ నాయకులు

డోర్నకల్, అక్టోబర్ 5 : ముల్కలపల్లి గ్రామానికి చెందిన వేర్పుల సుమంత్ పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాడు. ఈ సందర్భంగా ఎన్ మధుసూదన్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకుడు సుమంత్‌ను అభినందించారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ...ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత యువతీ, యువకులకు ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. సీఎం కేసీఆర్ ప్రతి ఏటా ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేస్తున్నారన్నారు.

## అవుట్ సోర్సింగ్ పోస్టులకు దరఖాస్తులు

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 5 : కలెక్టర్ శశాంక ఆదేశాల మేరకు జిల్లా పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అవుట్ సోర్సింగ్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని గురుకుల విద్యాలయ సంస్థ ప్రాంతీయ సమన్వయ అధికారి కే ప్రత్యూష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ల్యాబ్ అసిస్టెంట్ 2, కంప్యూటర్ ల్యాబ్ అసిస్టెంట్ 1 పోస్టుకు తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేస్తామన్నారు. అర్హత గల అభ్యర్థులు ఈ నెల 30 వరకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

## ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు సేవలు భేష్

పెద్దవంగర, అక్టోబర్ 5 : నియోజకవర్గంలో పేదలకు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అన్నారు. గురువారం మండలంలోని చిట్యాల గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు టిఫిన్ బాక్స్, వాటర్ బాటిల్, బ్యాగ్ కిట్‌ను అందించి మాట్లాడారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని కలిగి ఉండాలన్నారు. ఉప సర్పంచ్ లక్ష్మి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య, నాయకులు రమేశ్, కొమురెల్లి, సుదర్శన్, హరీశ్, పరమేశ్ ఉన్నారు.

## ఉద్యోగానికి దరఖాస్తుల ఆహ్వానం

డోర్నకల్/చిన్నగూడూరు, అక్టోబర్ 5 : దాశరథి రైతు ఉత్పత్తిదారుల కంపెనీలో సీఈవోగా పని చేయడానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు డోర్నకల్, చిన్నగూడూరు ఏపీఎంలు శంకర్ నాయక్, పాపయ్య గురువారం వేర్వేరు ప్రకటనలో పేర్కొన్నారు. బీఎస్సీ ఆగ్రికల్చర్ డిప్లొమా, ఏదైనా డిగ్రీ, ఎంఎస్సీ ఆగ్రికల్చర్ వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. 35 సంవత్సరాలలోపు వయసు యువతీ, యువకులు ద్విచక్ర వాహనం, కంప్యూటర్ పరిజ్ఞానం, బిజినెస్ స్కిల్స్, వ్యవసాయ అనుభవం కలిగి ఉండాలని తెలిపారు. మరిపెడ, చిన్నగూడూరు, డోర్నకల్ మండల వాసులు ఈ నెల 9 వరకు దరఖాస్తులు డోర్నకల్‌లోని ప్రగతి మండల సమాఖ్యలో ఇవ్వాలని తెలిపారు.

## బీఆర్‌ఎస్‌తోనే ఏజెన్సీలో అభివృద్ధి

### జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఖాసీం

గూడూరు, అక్టోబర్ 5 : సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఆధ్వర్యంలోనే గూడూరు ఏజెన్సీ అన్ని విధాలుగా అభివృద్ధి సాంధించిందని జడ్పీ కో అప్షన్ సభ్యుడు ఎండీ ఖాసీం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ గురించి కొన్ని పార్టీలు, కొంతమంది నేతలు ఆవాకులు చవాకులు పేలుతున్నారని సీఎం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే వారికి బుద్ధి చెబుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆరె వీరన్న, మండల కో అప్షన్ సభ్యుడు రహీం, నాయకులు కతార్‌సింగ్, ఏదునూరి వెంకన్న, బాషిపాక నవీన్, చీదురు హరీశ్, కత్తి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్పీ కో అప్షన్ సభ్యుడు ఖాసీం

## మహిళల అభ్యున్నతితోనే దేశ ప్రగతి

పెద్దవంగర, అక్టోబర్ 5: మహిళల అభ్యున్నతితోనే దేశ ప్రగతి సాధ్యమని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని పెద్దవంగర, చిట్యాల గ్రామాల్లోని రైతు వేదికల్లో కుట్టు శిక్షణ శిబిరాన్ని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జడ్పీటీసీ జ్యోతిర్మయితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. మహిళలు స్వశక్తిగా ఎదగాలన్నదే మంత్రి దయాకర్‌రావు ఆకాంక్ష అని అన్నారు. కుట్టు శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కావాల్సిన సౌకర్యాలు అందిస్తుందన్నారు. కేంద్రాల్లో శిక్షణ ఇవ్వడంతో పాటు ఉచిత భోజనం, శిక్షణాంతరం సర్టిఫికెట్, రూ.13 వేల విలువ చేసే కుట్టు మిషన్‌ను ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఇప్పటికే శిక్షణ కేంద్రాల్లో శిక్షణ పొందిన మహిళలు, నిరుద్యోగులకు తొర్రూరు డివిజన్ కేంద్రంలో జాబ్‌మేళా నిర్వహించి వారికి ఉద్యోగాలు కల్పించిన విషయం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, సర్పంచ్‌లు లక్ష్మి, కేతిరెడ్డి దీపికరెడ్డి, ఎంపీటీసీలు శ్రీనివాస్, సబిత, ఉప సర్పంచ్ లక్ష్మి, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు ఐలయ్య, బీఆర్‌ఎస్ నాయకులు సోమనర్సింహారెడ్డి, సుధీర్‌కుమార్, మహిళలు పాల్గొన్నారు.

## పాలకుర్తి నియోజకవర్గ ఓటర్లు 2,43,730

తొర్రూరు, అక్టోబర్ 5 : ఎన్నికల సంఘం విడుదల చేసిన జాబితా ప్రకారం పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో కలిపి మొత్తం 2,43,730 మంది ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గ పరిధిలో మొత్తం 294 పోలింగ్ స్టేషన్లు ఉండగా లక్షా 22వేల40 పురుష ఓటర్లు, 1, 21,682 మహిళా ఓటర్లు, 8 ఇతర ఓటర్లు నమోదై ఉన్నాయి. ఎన్నికల సంఘం ఆగస్టు 21న విడుదల చేసిన ముసాయిదా జాబితాలో 2,37,750 ఓటర్లు ఉండగా తుది జాబితాలో ఓట్ల సంఖ్య 2,43, 730కి చేరుకుంది. నూతనంగా 5,980 ఓట్లు నమోదయ్యాయి. అత్యధికంగా తొర్రూరు మండలంలో 74 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 32,479 పురుషులు, 33,013 మహిళలు, 5 ఇతరులతో 65,497 ఓట్లు ఉన్నాయి. పాలకుర్తి మండలంలో 60 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 24,527 పురుషులు, 24,378 మహిళా ఓటర్లు కలిపి 48,905 ఓట్లు ఉన్నాయి. దేవరుప్పుల మండలంలో 41 పోలింగ్ స్టేషన్లలో 17,740 పురుషులు, 17,280 మహిళలు, ఒక ఇతరుల ఓటు కలుపుకుని 35,020 ఓట్లు ఉన్నాయి. కొడకండ్ల మండలంలో 36 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 12,076 పురుషులు, 11,864 మహిళలు, 2 ఇతరుల ఓట్లు కలుపుకుని 23,942 ఓట్లు ఉన్నాయి. పెద్దవంగర మండలంలోని 31 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 13,041 పురుషులు, 13,166 మహిళల ఓట్లు కలుపుకుని 26,207 ఓటర్లు నమోదై ఉన్నారు. రాయపర్తి మండలంలోని 52 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 22,177 పురుషులు, 21,981 మహిళా, ఇతరులు ఒక ఓటు కలిసి మొత్తం 44,159 మంది ఓటర్లు ప్రస్తుత జాబితాలో నమోదై ఉన్నారు.

## డోర్నకల్‌లో 9 మందికి కానిస్టేబుల్ కొలువు

డోర్నకల్, అక్టోబర్ 5 : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగానికి డోర్నకల్ మండలంలో 9 మంది కానిస్టేబుల్ కొలువులు సాధించారు. డోర్నకల్ పట్టాణానికి చెందిన చిలుకూరి సుబ్రహ్మణ్యం, తోడేళ్లగూడెం గ్రామానికి చెందిన తేనె సంజీవరావు, బుడిగ రాజశేఖర్, బడేటి గణేశ్, ముల్కలపల్లి గ్రామానికి చెందిన మేకల ఉపేందర్, వేర్పుల సుమంత్, కాల్యా తండాకు చెందిన తేజావత్ వీరన్న, పెరుమాండ్ల సంకీస గ్రామానికి చెందిన పడిశాల నరేశ్, కన్నెగుండ్ల గ్రామస్తుడు తీగల నవీన్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించారు. తోడేళ్ల గూడెంలో ముగ్గురికి కానిస్టేబుల్ కొలువు రావడంతో వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే రెడ్యా పర్యటన

చిన్నగూడూరు అక్టోబర్ 5 : మండలంలోని ఉగ్గంపల్లి, గుండంరాజుపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే రెడ్యానాయక్ నేడు పలు అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు జడ్పీటీసీ మూల సునీతా మురళీధర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. గ్రామం నుంచి భీమ్లా తండా వరకు బీటీ రోడ్డు తదితర పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. గ్రామస్తులు, బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

# రేపు ఉచిత మెగా వైద్య శిబిరం

- హైదరాబాద్ నుంచి ప్రత్యేక వైద్య నిపుణుల రాక
- రోగులకు మందుల పంపిణీ

తొర్రూరు, అక్టోబర్ 5 : పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రజలకు వైద్య సేవలు ఉచితంగా అందించేలా మంత్రి దయాకర్‌రావు, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఎన్ సుధాకర్‌రావు సూచనలతో ఈ నెల 7న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని తొర్రూరులో నిర్వహిస్తున్నారు. బ్రాహ్మణ అఫీషియల్ ప్రొఫెషనల్ డాక్టర్స్ అసోసియేషన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, తొర్రూరు ప్రైవేట్ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 7న శనివారం తొర్రూరులోని ఎల్‌వైఆర్ గార్డెన్ ఆవరణలో ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు బోప్పా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డీ రాధాకృష్ణమూర్తి, వింజమూరి సుధాకర్, ప్రైవేట్ డాక్టర్స్ అసోసియేషన్ ఫోరం అధ్యక్షుడు డాక్టర్ కుందూరు రాజేందర్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. గురువారం డివిజన్ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రుల వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించేందుకు రానున్నట్లు తెలిపారు. బసవతారకం క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌కు చెందిన వైద్య బృందంతో ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, ఈసీజీ, రూ.500లకే టూడీ ఎకో పరీక్షలు నిర్వహించబడుతాయని తెలిపారు. హైదరాబాద్‌లోని రెనోవ ఆసుపత్రి, నిమ్స్, కాంటినెంటల్, ఆపోలో, ధనుంజయ ఆసుపత్రులకు చెందిన గుండె, న్యూరో, క్యాన్సర్, స్త్రీ, ఆర్థో వైద్య నిపుణులు, జనరల్ ఫిజీషియన్, జనరల్ మెడిసిన్ విభాగాలకు చెందిన వైద్యులు రోగులను పరీక్షించనున్నారని తెలిపారు. ఈ శిబిరాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్ సుధాకర్‌రావు, కలెక్టర్ శశాంక, క్యాంప్ చైర్మన్, అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కామరాజు, నరేందర్‌తో పాటు అధికారుల బృందం ప్రారంభిస్తారని తెలిపారు. తొర్రూరుతో పాటు నియోజకవర్గంలోని ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పీ కిరణ్‌కుమార్, బోప్పా ప్రతినిధులు కొల్లావర్జుల రమేశ్‌శర్మ, ఓలేటి లక్ష్మణాచార్యులు పాల్గొన్నారు.



కరపత్రాన్ని విడుదల చేస్తున్న డాక్టర్లు